నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
08.
nipuna
Every Wednesday Free Supplement
20 మార్చి 2024
పేజీలు 8

**ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఉమెన్ జడ్జెస్**

ఏటా మార్చి 10న అంతర్జాతీయ మహిళ న్యాయమూర్తుల రోజు నిర్వహిస్తారు. మహిళ న్యాయమూర్తుల సేవలను ప్రజలందరికీ తెలిపేందుకు ఈ రోజును ఎంపిక చేశారు. ఈ ఏడాది ఇతివృత్తం 'న్యాయంలో మహిళలు.. న్యాయం కోసం మహిళలు'.

## అంతర్జాతీయం

**యూఎన్ఎస్సీ సంస్కరణలు**

- భద్రతా మండలిలో రావాల్సిన సంస్కరణలకు సంబంధించి ఒక నమూనాను జీ-4 తరఫున భారత్ ప్రదర్శించింది. జీ-4 అనేది భారత్, జపాన్, జర్మనీ, బ్రెజిల్ దేశాలతో ఏర్పాటైన కూటమి. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం పొందడానికి పరస్పరం జీ-4 కూటమిలోని దేశాలు సహకరించుకుంటాయి. భారత్ తాజాగా ప్రదర్శించిన నమూనా-ప్రస్తుతం భద్రతా మండలిలో 5 శాశ్వత, 10 తాత్కాలిక సభ్య దేశాలు మొత్తం 15 దేశాలున్నాయి. వీటి సంఖ్యను 25-26కు పెంచాలి. ఇందులో అదనంగా ఆరు శాశ్వత సభ్య దేశాలు కాగా మిగతావి తాత్కాలికమైనవి.



**బ్లూలీడర్స్**

- సముద్రాల్లో వివిధ దేశాల పరిధి వెలుపల (200 నాటికల్ మైళ్ల అవతల, దీన్నే హైసీస్ అంటారు) జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ఉద్దేశించిన బ్లూలీడర్స్ ఉన్నత స్థాయి సమావేశాన్ని బెల్జియంలో నిర్వహించారు. ఇప్పటికే సముద్ర ప్రాంతంలో వైవిధ్యం చాలా ఇబ్బందిగా మారింది. 2030 నాటికి ఇందులో కనీసం 30 శాతం దీన్ని పునరుద్ధరించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

**వాణిజ్య-ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం**

- భారత్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్టీఏ) వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈఎఫ్టీఏలో స్విట్జర్లాండ్, ఐస్‌లాండ్, లీచ్టెన్‌స్టెయిన్, నార్వే ఉన్నాయి.

**ఔన్‌డీ ప్రకటన**

- మలేరియా మరణాలు లేకుండా చేసేందుకు 11 ఆఫ్రికన్ దేశాలు చేసిన ప్రకటనే ఔన్ డీ ప్రకటన. ప్రపంచ ఆరోగ్య సంస్థ, కామెరూన్ సంయుక్తంగా దీన్ని నిర్వహించాయి. ఇందులో పాల్గొన్న 11 దేశాలు- బుర్కినో ఫాసో, కామెరూన్, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఘనా, మాలీ, మొజాంబిక్, నైగర్, నైజీరియా, సూడాన్, ఉగాండా, టాంజానియా.

**నుమాలిఘర్ రిఫైనరీ**



- భారతదేశానికి చెందిన నుమాలిఘర్ రిఫైనరీ లిమిటెడ్ తన తొలి విదేశీ శాఖను బంగ్లాదేశ్‌లోని ఢాకాలో ప్రారంభించింది. బంగ్లాదేశ్‌కు పెట్రోలియం ఉత్పత్తులను సరఫరా చేసేందుకు ఇది ఉద్దేశించింది.

**సిప్రీ**

- స్వీడన్‌లోని స్టాక్‌హోం కేంద్రంగా పనిచేసే సంస్థ ఇది. దీని పూర్తి రూపం- స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్. ఆయుధాల కొనుగోలుకు సంబంధించి ఒక నివేదికను విడుదల చేసింది. ప్రపంచంలో ఆయుధాలను అతి ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశంగా భారత్ నిలిచిందని ఈ నివేదిక వెల్లడించింది. 2014-18 కాలంతో పోలిస్తే, 2019-23 కాలానికి ఆయుధాల దిగుమతిలో 4.7 శాతం పెరిగింది. భారత్ తర్వాతి స్థానాల్లో సౌదీ అరేబియా, ఖతార్, ఉక్రెయిన్, పాకిస్థాన్, జపాన్, ఈజిప్ట్ నిలిచాయి. భారత్‌కు అత్యధికంగా ఆయుధాలను సరఫరా చేస్తున్న దేశంగా రష్యా నిలిచింది.

**సెక్యూరిటీ బెల్ట్-2024**

- చైనా, ఇరాన్, రష్యా దేశాలకు చెందిన నావికా బలగాలు 'సెక్యూరిటీ బెల్ట్-2024' పేరుతో సైనిక విన్యాసాలను నిర్వహించాయి. మార్చి 11 నుంచి 15 వరకు ఇవి కొనసాగాయి.



## దినోత్సవాలు

**ఇంటర్నేషనల్ డే ఆఫ్ మ్యాథమెటిక్స్**

- ఏటా మార్చి 14న ఇంటర్నేషనల్ డే ఆఫ్ మ్యాథమెటిక్స్‌ను నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం 'గణితంతో క్రీడ (ప్లేయింగ్ విత్ మ్యాథ్)'. మార్చి 14ను ఎంచుకోడానికి కారణం.. గణితంలో 'పై' విలువ 3.14 అని అందరికీ తెలిసిందే. కాబట్టి సంవత్సరంలో మూడో నెల అయిన మార్చి (3), 14వ తేదీని ఎంచుకున్నారు. 1988 మార్చి 14న 'పై' రోజుగా ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త లారిషా నిర్వహించారు. 2019లో నిర్వహించిన సదస్సులో యునెస్కో ఈ రోజును అంతర్జాతీయ గణిత రోజుగా ప్రకటించింది.




**ఇంటర్నేషనల్ డే ఆఫ్ యాక్షన్ ఫర్ రివర్స్**

- నదులను కాపాడుకోవాలనే లక్ష్యంతో ఇంటర్నేషనల్ డే ఆఫ్ యాక్షన్ ఫర్ రివర్స్ ఏటా మార్చి 14న నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం 'అందరికీ నీళ్లు ( వాటర్ ఫర్ ఆల్)'.

## తెలంగాణ

**కొత్త కార్పొరేషన్లు**

- తెలంగాణలో కులవృత్తులకు ఆర్థిక సాయం కోసం కొత్తగా 16 కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది. అలాగే అర్హులయిన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది.

**టీ-సేఫ్**

- మహిళలు, చిన్నారుల భద్రత కోసం ట్రావెల్ సేఫ్ అనే యాప్‌ను తెలంగాణ మహిళ భద్రతా విభాగం అందుబాటులోకి తెచ్చింది. స్మార్ట్ ఫోన్లు లేని వారూ ఈ సేవలను పొందవచ్చు.

**వరి సదస్సు**

- ఈ ఏడాది జూన్ 4 నుంచి 6 వరకు హైదరాబాద్‌లో ప్రపంచ వరి సదస్సు నిర్వహించనున్నారు. తెలంగాణలో పండే వరి ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు తెలియజేసేందుకు ఈ సదస్సు ఉపయోగపడనుంది.

**మెట్రోరైల్ ప్రాజెక్ట్**

- హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ విజయాన్ని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ విద్యార్థులు, ప్రాక్టీషనర్లకు కేస్ స్టడీగా ప్రచురించనుంది. ఎన్నో సమస్యలు ఎదురయినా ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసిన తీరును విద్యార్థులకు తెలియజేస్తారు.

**అనితా రామచంద్రన్**

- రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సీఈవోగా పంచాయతీ రాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

**సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం**

- మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఉన్న సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నీటి వినియోగ సామర్థ్యంలో అత్యుత్తమ పనితీరుతో జాతీయ అవార్డుకు ఎంపికయ్యింది. బెస్ట్ నేషనల్ వాటర్ ఎఫిషియంట్ యూనిట్ అవార్డును గెలుచుకుంది.

**గమనిక:** గత వారం తెలంగాణలో జీఐ తెలంగాణ లక్క గాజులు 12వ జీఐ ట్యాగ్‌గా వచ్చింది. దాన్ని 17వదిగా చదువుకోగలరు.

## క్రీడలు

**కేఐఆర్‌టీఐ**

- ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ (కేఐఆర్‌టీఐ) ప్రోగ్రాం. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను కూడా ఇది ప్రోత్సహిస్తుంది. దీని ద్వారా వారి ప్రతిభను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో ఆడే అవకాశం కల్పిస్తారు.




**అగ్రస్థానంలో భారత్**

- క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లలో భారత్ అగ్రస్థానానికి చేరింది. టెస్ట్, వన్డే, టీ20 ఫార్మాట్లలో భారత్ ప్రస్తుతం ఒకటో స్థానంలో ఉంది.

**దేవేంద్ర ఝూఝూరియా**

- భారత పారాలింపిక్ కమిటీకి కొత్త అధ్యక్షుడిగా దేవేంద్ర ఝూఝూరియా ఎన్నికయ్యాడు. ఆయన భారత్ తరఫున 2004, 2016, 2020 పారాలింపిక్ క్రీడల్లో విజయం సాధించాడు.

**ఫ్రెంచ్ ఓపెన్ డబుల్స్**

- సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడీ బీడబ్ల్యూఎఫ్ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను గెలిచారు. చైనా తైపీకి చెందిన లీ జీ-హుయి, యంగ్ పో-సుయాన్‌ను ఓడించి వాళ్లు విజేతలుగా నిలిచారు.



## జాతీయం



**అగ్ని-5**

- మిషన్ దివ్యాస్త్రను విజయవంతంగా భారత్ ప్రయోగించింది. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన అగ్ని-5 క్షిపణికే దివ్యాస్త్ర అని పేరు పెట్టారు. మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీ-ఎంట్రీ వెహికిల్ పరిజ్ఞానంతో పరీక్షించారు. ఒకే ఒక క్షిపణి, బహుళ సంఖ్యలో వార్‌హెడ్లను మోసుకెళ్లి వేర్వేరు లక్ష్యాలను ఛేదించడమే ఈ సాంకేతిక పరిజ్ఞానం.

**పౌరసత్వ సవరణ చట్టం**

- పౌరసత్వ సవరణ చట్టానికి సంబంధించిన సవరణ చట్టాన్ని మార్చి 11న కేంద్ర హోం శాఖ నోటిఫై చేసింది. భారత్‌కు పొరుగున ఉన్న బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ దేశాల్లో మత పీడనానికి గురైన అక్కడి మైనారిటీలు భారత్‌కు వచ్చి ఉంటే వారికి పౌరసత్వం ఇస్తారు. దీనికి 2014, డిసెంబర్ 31 కటాఫ్ తేదీగా నిర్ణయించారు. అంటే ఆ తేదీకి ముందు వచ్చిన వారికి మాత్రమే ఈ పౌరసత్వం లభిస్తుంది.

**ఎస్ఆర్ బొమ్మై కేసు**

- ఎస్ఆర్ బొమ్మై కేసు ఈ ఏడాది మార్చి 11 నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. రాజ్యాంగంలోని అధికరణం 356 అమల్లో ఈ కేసు ఒక కీలక మైలురాయిగా పరిగణిస్తారు. రాష్ట్రపతి పాలన విధింపు అనేది న్యాయ సమీక్ష పరిధిలోకి వస్తుందని ఈ కేసులోనే సుప్రీంకోర్టు పేర్కొంది.

**ఆపరేషన్ రైజింగ్ సన్**

- విదేశాల్లోని బంగారాన్ని భారత్‌కు స్మగ్లింగ్ ద్వారా చేరవేయడాన్ని కట్టడి చేసేందుకు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ చేపట్టిన కార్యక్రమమే ఆపరేషన్ రైజింగ్ సన్.



**ఆపరేషన్ కామధేను**

- పశు సంపద స్మగ్లింగ్‌ను అడ్డుకొనేందుకు జమ్మూకశ్మీర్‌లోని సంబా, కథువా ప్రాంతాల్లో పోలీసులు ఆపరేషన్ కామధేను చేపట్టారు.



**సెలా సొరంగం**

- ప్రపంచంలోనే అతి పొడవైన రెండు వరుసల్లో ఉండే సొరంగం అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో అందుబాటులోకి వచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ మార్చి 9న దీన్ని ప్రారంభించారు. 13000 అడుగుల ఎత్తులో ఇది ఉంది. రెండు సొరంగాలతో పాటు ఒక అనుసంధాన రహదారి కూడా ఉంది. అన్ని కాలాల్లో ప్రయాణించేందుకు ఇది అనుకూలంగా ఉంది. ఈ సొరంతం తవాంగ్ ప్రాంతానికి రహదారిని సుగమం చేస్తుంది.

**ఎన్నికల సంఘం, గూగుల్**

- రానున్న ఎన్నికలకు సంబంధించి వివిధ ఓటు ప్రక్రియలను ఓటర్లకు తెలిపేందుకు గూగుల్, ఎన్నికల సంఘం కలిసి ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. గూగుల్ సెర్చ్ అలాగే యూట్యూబ్ వీడియోలో వివిధ అంశాలకు సంబంధించిన సూచనలను అందుబాటులో ఉంచుతారు.

## వార్తల్లో వ్యక్తులు

**రాష్ట్రపతికి డాక్టరేట్**



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గౌరవ డాక్టరేట్‌ను మారిషస్ విశ్వవిద్యాలయం ప్రకటించింది.

**జ్ఞానేశ్ కుమార్, ఎస్ఎస్ సంధు**

- కొత్త ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సంధూలను కేంద్రం ఎంపిక చేసింది.


**రికెన్ యమమోటో**

- 2024 ప్రిట్జ్‌కర్ ప్రైజ్‌ను జపాన్‌కు చెందిన రికెన్ యమమోటో గెలుచుకున్నారు. ఆర్కిటెక్చర్ రంగంలో దీన్ని ప్రతిష్ఠాత్మక బహుమతిగా భావిస్తారు.

**ఆసిఫ్ అలీ జర్దారీ**

- పాకిస్థాన్ 14వ అధ్యక్షుడిగా ఆసిఫ్ అలీ జర్దారీ నియమితులయ్యారు. మార్చి 10న ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటి వరకు ఆ పదవిలో డాక్టర్ ఆరిఫ్ అల్వీ ఉన్నారు.

**క్రిస్టీనా**



- చెక్ రిపబ్లిక్ దేశానికి చెందిన క్రిస్టీనా పిస్జ్‌కోవా మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకుంది. 71వ మిస్ వరల్డ్ పోటీలను ముంబయిలో నిర్వహించారు.

## ఆస్కార్ అవార్డ్



**ఉత్తమ చిత్రం-** ఓపెన్ హైమర్ (ఈ సినిమా మొత్తం 7 అవార్డులను గెలుచుకుంది)
**ఉత్తమ నటి-** ఎమ్మాస్టోన్- పూర్ థింగ్స్
**ఉత్తమ నటుడు-** కిలియన్ మర్ఫీ- ఓపెన్ హైమర్
**ఉత్తమ దర్శకుడు-** క్రిస్టోఫర్ నోలన్- ఓపెన్ హైమర్
**ఉత్తమ సహాయ నటుడు-** రాబర్ట్ డౌనీ జూనియర్ (ఓపెన్ హైమర్)
**ఉత్తమ సహాయ నటి-** డేవైన్ జో రాండాల్ఫ్ (ది హోల్డోవర్స్)
**ఉత్తమ సినిమాటోగ్రఫీ-** ఓపెన్ హైమర్ (హోయటే, హోయటేమ)
**బెస్ట్ ఒరిజినల్ సాంగ్-** వాట్ వజ్ ఐ మేడ్ ఫర (బార్బీ)

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

